## ప్రాణాలను కాపాడిన పోలీసులు



రక్షించిన పోలీసులు

కందుకూరు, డిసెంబర్ 16 : ఉరి వేసుకున్న మహిళను కందుకూరు పోలీసులు ప్రాణాలతో కాపాడారు. పోలీసుల కథనం ప్రకారం.. నెదునూరుకు చెందిన బొర్ర ప్రశాంతి( 29 )ని తోటికోడలు, బావ మానసికంగా వేధిస్తుండటంతో ఆమె ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నది. బేగంపేట్‌కు చెందిన విఘ్నేష్ ఆదివారం రాత్రి 100కు ఫోన్ చేసి మా చిన్నమ్మ ఆత్మహత్య చేసుకుంటున్నది. కాపాడాలని సమాచారం ఇవ్వడంతో వెంటనే పోలీసులు చిరంజీవి, శ్రీశైలం నెదునూరుకు చేరుకొని చీరతో ఉరేసుకున్న ప్రశాంతిని కాపాడారు. దీంతో పోలీసులను పలువురు అభినందించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



భవానినగర్ కాలనీలో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, డిసెంబర్ 16 : కాలనీల్లో అభివృద్ధి పనులను పార్టీలకు అతీతంగా చేపడుతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చైతన్యపురి డివిజన్ భవానినగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. మూసీ అభివృద్ధి, ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని, మూసీ అభివృద్ధి పేరుతో పేద, మధ్య తరగతి ప్రజల ఇండ్లను కూలుస్తామంటే మాత్రం తాము ఊరుకునేది లేదన్నారు. మూసీ బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. భవానినగర్ కాలనీవాసుల అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్త, మాజీ కార్పొరేటర్ విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సొంటి చంద్రశేఖర్‌రెడ్డి, భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి.లక్ష్మీనారాయణ, కార్యదర్శి సంతోష్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి గిరిధర్, కోశాధికారి అశోక్, ఉపాధ్యక్షులు తుర్జాప్రకాశ్, జి.తులసీ కృష్ణ గౌడ్, తిరుపతి స్వామి, శ్రీనివాస్ చారి, మల్లారెడ్డి, ఆదినారాయణ, నర్సింహారెడ్డి, శేషుకుమారి, వంశీకృష్ణ, సురేశ్, మురళీధర్, రాజేశ్ పాల్గొన్నారు.



## పరామర్శ..

ఆర్కేపురం డివిజన్ మార్గదర్శి కాలనీకి చెందిన కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు గంగారెడ్డి సతీమణి సత్యమ్మ ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సోమవారం గంగారెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, శ్యాంగుప్తా, జాహెద్, అనురాధ ఉన్నారు.

- ఆర్కేపురం

## అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్‌లో..



సదస్సులో పాల్గొన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ హెరిటేజ్ (ఆయుష్) సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జీ.పి. ప్రసాద్

సైదాబాద్, డిసెంబర్ 16 : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో జరిగిన అంతర్జాతీయ 10వ ఆయుర్వేద కాంగ్రెస్ సదస్సుకు హాజరైనట్లు సైదాబాద్ గడ్డిఅన్నారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ హెరిటేజ్ (ఆయుష్) సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్ తెలిపారు. ఈ నెల 13,14 తేదీల్లో జరిగిన అంతర్జాతీయ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ ఆయుర్వేద కాంగ్రెస్‌లో వ్యాధులు, పరిభాష యొక్క అంతర్జాతీయ వర్గీకరణ భారతీయ వైద్య విధానాల్లో ఐసీడీ-11 అమలుపై సూచనలు సేకరణకు రెండు రోజులపాటు సదస్సు నిర్వహించారని తెలిపారు. సీసీఆర్ఏఎస్ డైరెక్టర్ జనరల్ ప్రొ. డాక్టర్ రబి నారాయణ ఆచార్య, డాక్టర్ రాకేశ్ నారాయణ, డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి డాక్టర్ పవన్‌కుమార్ గోదతవార్, ఆయుష్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, ఇటలీ, రష్యా, శ్రీలంక, నేపాల్, యూఎస్ఏ వంటి అనేక దేశాలకు చెందిన విదేశీ ప్రముఖులతోపాటు దేశంలోని వివిధ ఆయుర్వేద, సిద్ధ, యునానీ, సోవా రిగ్పా వైద్య వ్యవస్థల నిపుణులు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ హెరిటేజ్ (ఆయుష్) సంస్థ డాక్టర్ సాకేత్‌రామ్, డాక్టర్ సంతోష్ మానే హాజరయ్యారని జి.పి. ప్రసాద్ పేర్కొన్నారు.

## క్రీడలతో.. మానసికోల్లాసం



కబడ్డీ ఆడుతున్న శ్రీనివాస్‌గుప్తా

మన్సూరాబాద్ : క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయని పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. నాగోల్ జడ్పీహెచ్ఎస్‌లో ప్రోకబడ్డీ జూనియర్స్ జాతీయ పోటీలకు సన్నాహకంగా నిర్వహించిన శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నోసా బృందం సభ్యులతో కలిసి క్రీడాకారులకు ట్రాక్‌సూట్ అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రామారావు, హెచ్‌ఎం లక్ష్మీదేవి, నాగోల్ జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కందికంటి కన్నాగౌడ్, ప్రధానకార్యదర్శి మేకల సత్యనారాయణ, ఎస్ఎంసీ సభ్యులు చంద్రశేఖర్ ఆజాద్, పల్లె లింగంగౌడ్, ఉమామహేశ్వర్ గుప్తా, జగదీశ్, రంజిత్‌గౌడ్, ఉపాధ్యాయులు రవికుమార్, విమల, ఫిజికల్ డైరెక్టర్లు శంకర్‌నాయక్, మమత పాల్గొన్నారు.

## బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 16 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

వనస్థలిపురం, డిసెంబర్ 16 : పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య వ్యవస్థ పనితీరుపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయని, పలుమార్లు సిబ్బందికి ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఈ దామోదర్‌రావు, శానిటేషన్ డీఈ నీలిమ, వేణుకుమార్, యాదగిరి, విష్ణువర్ధన్‌రెడ్డి, శరత్‌కుమార్, కామేశ్, పవన్‌రెడ్డి, కిశోర్ పాల్గొన్నారు.





## సంపూర్ణ అభివృద్ధే లక్ష్యం

ఆర్కేపురం, డిసెంబర్ 16 : సంపూర్ణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ పేర్కొన్నారు. గుడ్ మార్నింగ్ సరూర్‌నగర్ మార్నింగ్ వాక్‌లో భాగంగా సోమవారం విజయపురి కాలనీలో సరూర్‌నగర్ సర్కిల్ డీసీ సుజాత, శానిటేషన్ డిపార్ట్‌మెంట్ డీఈ చందనతో కలిసి పర్యటించారు. ఆమె మాట్లాడుతూ.. కాలనీలో శానిటేషన్ పనులు చేయడం లేదని డీసీకి వివరించారు డ్రైనేజీ కనెక్షన్ తీసుకునేవారు జీహెచ్ఎంసీ అనుమతి తీసుకోకుండా రోడ్లను తవ్వుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డీసీని కోరారు.

## బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేవరకు ఉద్యమం
### నిరాహార దీక్షలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు


ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 16 : ఘట్‌కేసర్ పట్టణంలో రైల్వే వంతెన నిర్మాణ పనులు పూర్తి అయ్యేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని పట్టణ జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలో మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్ వెంకట్‌రెడ్డితో పాటు ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన జి.బాబురావు, సురేశ్, శ్రీధర్, బొక్కోనిగూడకు చెందిన బొక్క ముత్యం రెడ్డి, కొండాపూర్‌కు చెందిన డాక్టర్ ముల్లగురం జంగయ్య కూర్చున్నారు. వారికి మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బండారి ఆంజనేయులు గౌడ్, షేక్ జహంగీర్, మండల రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్‌లు సంఘీభావం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌తోపాటు బీబీనగర్, పోచంపల్లి, కీసర మండలాలకు చెందిన ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వ పెద్దలు రాజకీయం చేస్తూ పనులను స్తంభింపచేసేందుకు యత్నిస్తున్నట్లు ఆరోపించారు. ఘట్‌కేసర్ పట్టణానికి వచ్చేవారు, ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు 2 కిలోమీటర్లు నడవాల్సి వస్తుందని, రాత్రి సమయంలో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ సిరాజ్, జేఏసీ సభ్యు లు బచ్చు ప్రమోద్ గుప్తా, బచ్చు నగేశ్‌గుప్తా, కమలాకర్, జ్ఞానేశ్వర్, అర్జున్, అశోక్ గౌడ్, ఎంఏ ఖలీల్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

## బాలాపూర్ చౌరస్తా మీదుగా..
# మెట్రో రైలు వచ్చేలా చూడాలి



మెట్రోరైలును బాలాపూర్ చౌరస్తా మీదుగా వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎ.శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మెట్రో వస్తే శంషాబాద్ ఎయిర్‌పోర్టు, రంగారెడ్డి కలెక్టరేట్‌కు పోయే వారికి సులువు అవుతుందన్నారు. కిషన్ రెడ్డిని కలిసిన వారిలో కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, గౌరీ శంకర్, ఎడ్ల మల్లేశ్ ముదిరాజ్, భిక్షపతి చారి, నాయకులు చవ్వ శ్రావణ్ కుమార్, కె.సోమేశ్వర్, గాజుల మధు ఉన్నారు.

- బడంగ్‌పేట



విద్యార్థులకు జ్ఞాపిక, సర్టిఫికెట్స్‌ను అందజేసిన బీడీఎల్ అధికారులు

## అభినందనలు

సైదాబాద్ : భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఆధ్వర్యంలో బ్రహ్మప్రకాశ్ డీఏవీ పాఠశాలలో 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 'స్వచ్ఛత పక్వాడా' పై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అంశాలను విద్యార్థులు వివరించారు. విజయం సాధించిన విద్యార్థులకు బీడీఎల్ యాజమాన్యం బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో బీడీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, యూనిట్ హెడ్ ఎం.రవి, డీజీఎం (హెచ్‌ఆర్), టి శ్రీధర్, సీనియర్ మేనేజర్ (హెచ్‌ఆర్ అడ్మిన్) పి.శ్రీరామ్, డిప్యూటీ మేనేజర్ (హెచ్‌ఆర్) వెల్ఫేర్ ఎస్. జయదమ్మ, డీఏవీ పాఠశాల ఏఆర్‌వో ఆనందవల్లి, పాఠశాల ప్రిన్సిపాల్ వి.ఎస్.ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సన్మానం..

కందుకూరు, డిసెంబర్ 16 : కొత్తగూడకు చెందిన అయ్యప్పమాలధారుడు సౌడపు ప్రవీణ్‌గౌడ్‌ను శబరిమలై దేవస్థానికి మాల వేసుకొని పాదయాత్రగా వెళ్లి దర్శనం చేసుకొని రావడంతో సన్మానించారు. కొత్తగూడ సన్నిదాన గురుస్వాములు సాధ మల్లారెడ్డి, సౌడపు శేఖర్ గౌడ్, సాద నాగేశ్వర్‌రెడ్డి, బొక్క రాజశేఖర్‌రెడ్డి, గట్టు కృష్ణారెడ్డి, సాధ సుధీర్‌రెడ్డి, బొక్క ముత్యంరెడ్డి, సౌడపు బాలకృష్ణగౌడ్ సన్మానించిన వారిలో ఉన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, డిసెంబర్ 16 : ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నల్లకుంట డివిజన్‌లోని చారీలేన్‌లో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వై. అమృతతో కలిసి సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రోడ్లు, తాగునీరు డ్రైనేజీ పైపులైన్ పనులు, పార్కుల అభివృద్ధి చేపట్టామని తెలిపారు. బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. బస్తీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే సీసీ కెమెరాలు పని చేయడం లేదని, వాటికి మరమ్మతులు చేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సీసీ కెమెరాలను మరమ్మతులు చేయిస్తానని చెప్పారు. కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, బీఆర్ఎస్ నాయకులు రమణానాయుడు, అనిల్‌కుమార్, బీజేపీ నాయకులు మధుయాదవ్, శ్రావణ్ పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

చిక్కడపల్లి : వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని గాంధీనగర్ టీజీఎస్‌పీడీసీఎల్ సబ్ డివిజనల్ ఏఈ ఏకే గోవర్ధన్ తెలిపారు. గాంధీనగర్ ఏఈగా గోవర్ధన్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన సోమవారం మాట్లాడుతూ.. వినియోగదారులు బిల్లులను సకలాలంలో చెల్లించాలన్నారు. సబ్ డివిజనల్ పరిధిలో ఎక్కడ సమస్యలు ఉన్నా గుర్తించి, పరిష్కరించి అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారం ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్స్ ఉచిత విద్యుత్ కోసం అర్హులు జీహెచ్ఎంసీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సబ్ డివిజన్‌లో కార్యాలయంలో ఉచిత విద్యుత్ కోసం వివరాలను తెలుసుకోవచ్చాని తెలిపారు. సబ్ డివిజనల్ పరిధిలో సమస్యలుంటే 040 2343 3249, 93906 19760లో సంప్రదించాలని సూచించారు.

# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

**సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్**



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, డిసెంబర్ 16: వరద ముంపు సమస్య నుంచి గాయత్రీ నగర్ ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించనున్నట్టు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం అమీర్‌పేట్ డివిజన్‌లోని గాయత్రీనగర్‌లో అధికారులతో కలిసి పర్యటించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కాలనీలోని నాలా ఉప్పొంగి ముంపునకు గురవుతుంది. అప్పట్లో మంత్రిగా ఉన్న సమయంలో ఆ ప్రాంతంలో పర్యటించి శాశ్వత పరిష్కారం కోసం రూ.1.50 కోట్లు మంజూరు చేయించినట్టు తెలిపారు. ఈ నిధులతో 95 మీటర్ల మేర బాక్స్‌డ్రైన్ నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి పనులు ప్రారంభించారు. అందులో 45 మీటర్ల వరకు పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ గాయత్రీనగర్‌లో పర్యటించి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి అయితే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అంతే కాకుండా నాలాను పూర్తిస్థాయిలో శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ వెంకటనారాయణ, డీఈ వాసుదేవరెడ్డి, ఎస్ఎన్‌డీ డీఈ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మకు నటరాజ జీవిత సాఫల్య పురస్కారం

ముషీరాబాద్, డిసెంబర్ 16: వంశీ ఆర్ట్ థియేటర్స్-వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన పద్మమోహన్ ఆంధ్ర నాట్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నది. నవ జనార్ధన పారిజాతంలోని భామాకలాపం రక్తి కట్టించారు. కార్యక్రమంలో జస్టిస్ మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొని పద్మ మోహన్‌కు నటరాజ రామకృష్ణ పేరిట జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. వంశీ సంస్థల వ్యవస్థాపకుడు వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర నాట్య కళాకారుడు డాక్టర్ కళాకృష్ణ, పద్మమోహన్, ఉమామహేశ్వరి, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పద్మను సన్మానిస్తున్న జస్టిస్ మాధవి

# రాష్ట్ర పండుగగా గుర్తించింది కేసీఆరే




క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తదితరులు

చిక్కడపల్లి, డిసెంబర్ 16: క్రిస్మస్‌ను రాష్ట్ర పండుగగా అధికారికంగా గుర్తించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. జీసస్ ది డోర్ చర్చి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాశం రవి ఆధ్వర్యంలో సోమవారం గాంధీనగర్‌లోని వాల్మీకినగర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై కేక్ కట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి క్రిస్మస్ పండుగకు కానుకలు అందజేశారని గుర్తుచేశారు. తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సీఎస్ లేనియల్, పాస్టర్లు డానీయల్, రాంచదర్, మధు, సమ్యూల్ టేలరో ఆధ్వర్యంలో ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, నాయకులు పున్న సత్యనారాయన్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, ఆనంద్, కైస్త్రవ సోదరులు పాల్గొన్నారు.

## కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం..

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 16 : అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 19, 20వ వార్డుల్లోని ఓల్డ్ విలేజ్‌లో రూ. 15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం చైర్మన్ ప్రారంభించారు. మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డుల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని, ఇప్పటికే కాలనీల్లో సీసీ, బీటీ రోడ్లు, మురికి కాలువలు, పార్కులు, తదితర పనులు పూర్తి చేశామని అన్నారు. అందరి సహకారంతో నాగారం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, సుమిత్ర, నాయకులు సురేశ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయాలి

రామంతాపూర్, డిసెంబర్ 16 : రవాణారంగ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీ యూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉప్పల్, రామంతాపూర్, తదితర ప్రాంతాల్లో ఆటో్ట్రాలీ, డీసీఎం డ్రైవర్ల సమస్యలను సోమవారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ట్రాలీ, ఆటో డ్రైవర్లపై ఆర్‌టీఏ అధికారుల వేధింపులు ఆపాలన్నారు. కాం గ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలన్నారు. వారికి 2 బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలన్నారు. 2019 మోటార్ వాహనాల చట్టంను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకు లు ఉప్పల్ కార్యదర్శి జె. వెంకన్న, వెంకటేశ్, ఎల్లయ్య, పర్వతాలు, దరశథ్, నర్సింహ, యాదగిరి, పాండు, సతీశ్ పాల్గొన్నారు.

## రుద్రమదేవికి ఘన నివాళి

ముషీరాబాద్ : చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా సోమవారం వీరనారి రాణి రుద్రమదేవి సంస్మరణ సభ జరిగింది. సీనియర్ పాత్రికేయుడు జయసూర్య ముఖ్యఅతిథిగా పాల్గొని రుద్రమదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కాకతీయుల వంశంలో ధృవతారగా వెలిగిన మహారాణి రుద్రమదేవి అని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తిరువాణి చంద్రశేఖర్, గరిమెళ్ల సీత, గుండవరపు గీతాదేవి పాల్గొన్నారు.